# అభివృద్ధికి కేరాఫ్.. పల్లెలు

- పల్లెప్రగతి కార్యక్రమాలతో గ్రామాల అభివృద్ధి
- సుందరీకరణలో గ్రామీణ ప్రాంతాలు
- ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో మంచి ఫలితాలు
- చివరి మజిలీకి చింతలేకుండా ఊరూరా శ్మశాన వాటికలు
- తెలంగాణ సర్కార్ జనరంజక పాలనకు స్వచ్ఛ గ్రామాలే సాక్ష్యాలు

నల్లబెల్లి, అక్టోబర్ 25: పల్లెలు ప్రగతికి సోపానాలుగా నిలుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమాలతో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్నాయి. సుందరీకరణతో గ్రామీణ ప్రాంతాలు అందంగా దర్శనమిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న జనరంజక పాలనకు స్వచ్ఛత గ్రామాలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. గతంలో ఆలనాపాలనా లేకపోవడంతో ఏ గ్రామానికి వెళ్లినా దుర్వాసన వెదజల్లేది. దీంతో ప్రజలు అనేక రోగాల బారిన పడేవారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలనే నానుడిని పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా నిజం చేస్తున్నారు. గ్రామాల సుందరీకరణతోపాటు డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, పల్లెప్రకృతి వనాలను ఏర్పాటు చేయించారు. వీటి నిర్వహణ కోసం జీపీలకు ప్రత్యేకంగా మల్టీపర్పస్ వర్కర్లను నియమించి గ్రామాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ఇందులో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలను మమేకం చేసి గ్రామాల్లో చెత్తాచెదారాన్ని రోజూ తొలగిస్తూ డంపింగ్ యార్డులకు తరలిస్తున్నారు. అంతేగాకుండా ప్రతి వీధిలో సీసీరోడ్లు నిర్మించారు. అలాగే, తారు రోడ్డు వేశారు. దీంతో పల్లెల నుంచి పట్టణాలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది.



డంపింగ్‌యార్డులో తడి, పొడి చెత్తను వేరు చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు



నారక్కపేటలో వినియోగంలోకి వచ్చిన శ్మశాన వాటిక



నారక్కపేటలో రోడ్డును శుభ్రం చేస్తున్న జీపీ సిబ్బంది

### అభివృద్ధికి కేరాఫ్.. నారక్కపేట

పల్లెప్రగతి కార్యక్రమంలో చేపట్టిన పనులతో నారక్కపేట అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయడం వల్ల గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపడి, సందరంగా తయారైందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామాభివృద్ధికి రూ. 10 కోట్లు మంజూరు చేయడం వల్ల సీసీ, తారురోడ్డు నిర్మాణాలు జరిగాయి. శ్మశాన వాటిక, డంపింగ్ యార్డు, జీపీ భవనం, రైతు వేదిక, హెల్త్ సబ్‌సెంటర్, ఆలయాల పునరుద్ధరణతో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టారు.



నారక్కపేటలో గ్రామ స్వచ్ఛతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న స్థానికులు(ఫైల్)

### అందరి సహకారంతో అభివృద్ధి



కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల పూర్తి సహకారంతో పల్లెల అభివృద్ధి సాధ్యమైంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందేలా చేశాం.

– కూచన ప్రకాశ్, ఎంపీవో

### గ్రామస్తుల సహకారం మరువలేనిది



నేను సర్పంచ్‌గా నారక్కపేటకు సేవలు అందిస్తుండడం అదృష్టంగా భావిస్తున్న. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యేతోపాటు అధికారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సహకారం మరువలేనిది. 70 ఏండ్ల వయస్సులో చాలా ప్రభుత్వాలను చూశా. ఏ సర్కారు చేయలేని అభివృద్ధి పనులను తెలంగాణ ప్రభుత్వం చేసింది. ఇదంతా సీఎం కేసీఆర్ చలువే. ఆయన రుణం తీర్చుకుంటాం.

– వక్కల మల్లక్క, నారక్కపేట సర్పంచ్

### మల్టీపర్పస్ వర్కర్ల కృషి మరువలేం



ప్రజాప్రతినిధులతోపాటు మల్టీపర్పస్ వర్కర్ల కృషి మరువలేం. కష్టానికి తగిన ఫలితం వచ్చింది. నేడు గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డు వల్ల అదనపు ఆదాయం సమకూరుతున్నది. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా తడి, పొడి చెత్తపై గ్రామస్తులను భాగస్వామ్యం చేసి అవగాహన కల్పిస్తున్నాం. దీంతో నారక్కపేట గ్రామం స్వచ్ఛతకు సాక్ష్యంగా నిలుస్తున్నది.

– ఎండీ రహీం, నారక్కపేట జీపీ కార్యదర్శి



సూరమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

## సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పెద్ది పరామర్శ

నర్సంపేట రూరల్, అక్టోబర్ 25: రామవరం గ్రామంలో సర్పంచ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, రామవరం సర్పంచ్ కొడారి రవన్న తల్లి సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం పెద్ది గ్రామానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పెద్ది పరామర్శించారు. అదేవిధంగా సర్పంచ్ కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, లక్నేపల్లి, మహేశ్వరం, జీజీఆర్‌పల్లి, చంద్రయయ్యపల్లి సర్పంచ్‌లు గొడిశాల రాంబాబు గౌడ్, మాద్గుల కవిత–నిరంజన్‌రెడ్డి, తుత్తూరు కోమల–రమేశ్, బరిగెల లావణ్య–కిశోర్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జీలు మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి, కడారి కుమారస్వామి, మోటూరి రవి పరామర్శించారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు జినుకల విజేందర్, నాయకులు జినుకల శంకర్, వడ్లకొండ కిషన్, అల్లి రవి, అశోక్, మంద ప్రకాశ్, గొడిశాల అశోక్, బొడిగె శ్రీనివాస్, రమేశ్, రాజు, కిషన్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ నూతన కార్యవర్గం



కుమార్

ఖానాపురం, అక్టోబర్ 25: ధర్మారావుపేట విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూస కుమార్, ఉపాధ్యక్షులుగా పోతరాజు కరుణాకర్, కెల్లపు విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శిగా తోట రవి, సహాయ కార్యదర్శిగా బెల్లి యాకస్వామి, అలువాల మదన్, కోశాధికారిగా బోడ దేవేందర్, ముఖ్య సలహాదారులుగా సర్పంచ్ వెన్ను శ్రుతి–పూర్ణచందర్, ఎంపీటీసీ విజయాకర్‌రావు, మద్రాజు వెంకన్న, చెంచాల లక్ష్మీనారాయణ, లొంక అశోక్, గౌరవాధ్యక్షులుగా చెంచాల పూర్ణచందర్, బైరగోని సుధాకర్, కత్తాల వెంకటేశ్వర్‌రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గాలి కుమారస్వామి, పేరాల సతీశ్, వల్లె శ్రీశైలం, నర్సయ్య, కుమారస్వామి, నద్దునూరి కోటయ్య, శ్రీనివాసరావు, సాంబరాజు, ఉమేశ్, రవి, మహిపాల్, సురేందర్, చంద్రమోహన్, శ్రీకాంత్, శ్రీనాథ్, రాజశేఖర్, సందీప్, చిరంజీవి, విద్యాసాగర్, సురేశ్ ఎన్నికయ్యారు.

## ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్‌ను కలిసిన పీఏసీఎస్ చైర్మన్

చెన్నారావుపేట, అక్టోబర్ 25: ఎస్‌బీఐ వరంగల్ రీజనల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్, క్రెడిట్ సెక్షన్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్‌ను చెన్నారావుపేట పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సొసైటీ పరిధిలో రూ. 30 కోట్ల స్వల్పకాలిక రుణాల రెన్యువల్, సభ్యులకు రుణాలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఐదేళ్లలో మారిన నియోజకవర్గ రూపురేఖలు
- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి
- ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు

ఖానాపురం, అక్టోబర్ 25: నర్సంపేట ఎమ్మెల్యేగా మరోసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు పిలుపునిచ్చారు. మనుబోతులగడ్డలో బుధవారం బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధిలో ఎంతో వెనుకబడి ఉందని, ఎమ్మెల్యేగా పెద్ది గెలిసిన తర్వాత రూపురేఖలు మారిపోయినట్లు తెలిపారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల కుట్రలను ప్రతి కార్యకర్త ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. సమావేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య, సర్పంచ్ సోమయ్య, మస్తాన్, బాలు, అశోక్, వెంకట్రాంనర్సయ్య, సుధాకర్ పాల్గొన్నారు.



ఖానాపురం: మనుబోతులగడ్డలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

### బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

చెన్నారావుపేట: బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రంలోని గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాయని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జి రాయుడి రవీందర్‌రెడ్డి అన్నారు. పాపయ్యపేటలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. పెద్ది ఆదేశాల మేరకు ఎన్నికల చెన్నారావుపేట గ్రామ కన్వీనర్‌గా కుసుమ నరేందర్‌ను నియమించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ తండాలను నూతన గ్రామ పంచాయతీలు తీర్చిదిద్ది.. గ్రామల సర్వతోముఖాభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, యూత్ కన్వీనర్ కంది కృష్ణచైతన్యరెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, నాయకులు బద్దునాయక్, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య, బుర్ర సుదర్శన్‌గౌడ్, సత్యం పాల్గొన్నారు.



చెన్నారావుపేట: సమావేశంలో పాల్గొన్న రవీందర్‌రెడ్డి

### యువకులు సమష్టిగా కృషి చేయాలి

దుగ్గొండి: బీఆర్‌ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం యువకులు సమష్టిగా కృషి చేయాలని యూత్ డివిజన్ అధ్యక్షుడు శానబోయిన రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. వెంకటాపురంలో యువతతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పెద్దిని మరోసారి గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ కాట్ల కోమలాభద్రయ్య, ఎంపీటీసీ విజయామోహన్, యూత్ మండల నాయకుడు బాలకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూత్ డివిజన్ కన్వీనర్ రాజ్‌కుమార్